ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 16 జూన్, 2025 | పేజీలు :06

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై,మొట్టమొదటిసారిగా మంథని నియోజకవర్గానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు కి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మనసు గెలుచుకున్న

# కలెక్టర్ అభిలాష అభినవ్..

### కలెక్టర్ గా ఏడాది పూర్తి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా కలెక్టర్గా ఐఏఎస్ అధికారి అభిలాష అభినవ్ బాధ్యతలు చేపట్టి నేటికి సరిగ్గా ఏడాది పూర్తైంది.ఈ ఏడాది శైలితో జిల్లాలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చారు.ప్రజలకు మరింత చేరువవుతూ,వివిధ రంగాల్లో ప్రగతికి బలమైన పాలనతో ప్రజల మనసులు గెలుచుకున్నారు.బాలశక్తి కార్యక్రమం నుంచి ప్రభుత్వ భూముల రక్షణ వరకు,విద్య,వైద్యం,సంక్షేమ పథకాల పారదర్శక అమలులో ఆమె విశేషంగా కృషి చేశారు.

**విద్య,వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు..**

కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యారంగానికి పెద్దపీట వేశారు.అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ఉన్నత పాఠశాలల వరకు మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేశారు.ముఖ్యంగా,విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు హాస్టళ్లలో రాత్రిపూట ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కొన్ని సందర్భాల్లో విద్యార్థులతో రాత్రి బస చేస్తూ వారి కష్టసుఖాలు విన్నారు.తక్షణమే పరిష్కార మార్గాలు సూచించారు.వైద్య రంగంలోనూ ఆమె కృషితో పలు ఆరోగ్య కేంద్రాలు బలోపేతం అయ్యాయి.ఖానాపూర్ ఆసుపత్రిలో కొత్తగా ఆర్థో విభాగం ఏర్పాటు కావడం జిల్లా ప్రజలకు పెద్ద ఊరట.జిల్లా ఆసుపత్రిలో వైద్యుల నియామకం జరగడంతో ప్రసూతుల సంఖ్య గణనీయంగా పెరిగి,సూదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గింది..

**క్రీడల్లో కొత్త ఒరవడి..**

క్రీడా రంగంలో నిర్మల్ జిల్లా విద్యార్థులు అద్భుతమైన ప్రగతి సాధించారు.సీఎం కప్‌లో నిర్మల్ జిల్లా విద్యార్థులు ఏకంగా 26 పతకాలు సాధించారు.ఇందులో 4 బంగారు.8 వెండి,14 కాంస్య పతకాలు ఉన్నాయి.ఈ విజయాలతో నిర్మల్ రాష్ట్రవ్యాప్తంగా సత్తా చాటింది. క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక కార్యాచరణ అమలు, చేస్తూ,భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలు కలెక్టర్ అభిలాష అభినవ్ నిర్మల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు.బాలశక్తి కార్యక్రమాన్ని జెడ్పి పాఠశాలలకూ విస్తరింపజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బైంసాలో 30 పడకల ఆసుపత్రి ఏర్పా టు,మినీ ట్యాంక్‌బండ్,ధర్మసాగర్ చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు.బాసర ఆలయం,కడెం ప్రాజె క్టు కోటల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పార్కుల అభివృద్ధి,హాస్టళ్ల నిర్మాణం, వృద్ధాశ్రమాల ఏ ర్పాటుకు కసరత్తు చేస్తూ,నిర్మల్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు సంకల్పించారు.కలెక్టర్ అభిలాష అభినవ్ సారథ్యంలో నిర్మల్ జిల్లా మరింత ప్రగతిని సాధిస్తుందని ఆశిద్దాం ఆమె ఏడాది పాలనపై మీ అభిప్రాయం ఏమిటి..?

**బాలశక్తి కి రాష్ట్రస్థాయి గుర్తింపు..**

విద్యార్థుల ఆరోగ్యంపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపారు.దీని ఫలితంగా 2024 సెప్టెంబర్ 20న బాలశక్తి కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమం కింద 19 వేల మంది



విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు(హెల్త్ స్క్రీనింగ్) నిర్వహించారు.దృష్టి లోపాలు ఉన్న 1274 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందించారు.ఈ వినూత్న కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రశంసలు పొంది,ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచింది.ప్రభుత్వ భూముల రక్షణకు ప్రత్యేక దృష్టి జిల్లాలో ప్రభుత్వ భూముల అక్రమ ఆక్రమణలను నివారించేందుకు కలెక్టర్ అభిలాష అభినవ్ కఠిన చర్యలు తీసుకున్నారు.అక్రమంగా ఆక్రమించిన కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి,వాటిని స్వాధీనం చేసుకున్నారు.బైంసా,నర్సాపూర్ జి,లోకేశ్వరం వంటి కీలక ప్రాంతాల్లో భారీ ఎత్తున భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చి,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తన నిబద్ధతను చాటుకున్నారు.

**నిర్మల్ ఉత్సవాలతో చరిత్రకు వెలుగు..**

జిల్లా చరిత్ర,సాంస్కృతిక వైభవాన్ని ప్రజలకు పరిచయం చేసేందుకు తొలిసారిగా నిర్మల్ ఉత్సవాలు నిర్వహించారు.చరిత్రకారులు,కళాకారులు,ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఈ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు జిల్లా వారసత్వాన్ని చాటి చెప్పడమే కాకుండా,స్థానిక కళాకారులకు,చేతివృత్తుల వారికి అద్భుతమైన వేదికను కల్పించాయి.సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతకు కలెక్టర్ అధిక ప్రాధాన్యత ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను పారదర్శకంగా అమలు చేయించారు.భూముల సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించి,వేలాది మంది రైతులకు ఊరట కల్పించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ చూపి,రైతులు తమ పంటకు సరైన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకున్నారు.ప్రజల ఫిర్యాదులకు త్వరితగతిన స్పందించేలా ప్రజావాణి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.మహిళా సాధికారతకు ,సంక్షేమానికి అభిలాష అభినవ్ తన వంతు కృషి చేశారు.మహిళా సంఘాలకు క్యాంటీన్లు,రుణ వితరణను ప్రోత్సహించారు.త్వరలో పెట్రోల్ బంక్‌ల నిర్వహణకు మహిళా సంఘాలకు అవకాశమివ్వడం ఒక వినూత్న ప్రయత్నం మైత్రి క్లినిక్,డ్రగ్ డీఅడిక్షన్ సెంటర్‌లను ఏర్పాటు చేసి,మహిళల ఆరోగ్యం,సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారు.త్వరలో ప్రారంభం కానున్న మహిళా శక్తి భవనం మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలవనుంది.

## కళతప్పిన పల్లెప్రకృతి..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలకేంద్రంలో పల్లెప్రకృతి కల తప్పింది.చావు తప్పి కన్నులొట్టపోయినట్లుగా ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఉదయం,సాయంత్రం వేళల్లో వాకర్స్ అందులోకి వెళ్ళాలంటే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కోనొకార్పస్ చెట్లను విపరీతంగా పెంచడంతో వాటి వలన ఉపయోగకరంగా లేదని దోమలు అందులో సహవాసం చేస్తున్నాయని అంటున్నారు.పల్లెప్రకతిలో ఓపెన్ జిమ్ పరికరాలు మొత్తంగా పాడైపోయిన దుస్థితి నెలకొంది.కోతుల బెడద,పక్కనే ఉన్న చెరువు వద్ద ఉండటంతో పందులు తిరుగుతున్నాయని అక్కడికి సేదతీరుదామని వచ్చే వారు అంటున్నారు.అంతకు ముందు వాచ్‌మెన్‌గా పనిచేసిన రాజిరెడ్డి జీతం ఇవ్వడం లేదని చాలించుకున్నాడు.ఉపాధి పనుల కింద రాయించుకుని చాలిచాలని జీతం అకౌంట్‌లో పడుతుండేయని అంతకు ముందు పని చేసే రాజిరెడ్డి మీడియాతో తెలిపారు.ఏది ఎమైనా మళ్ళీ పల్లెప్రకృతికి పునర్వైభం తీసుకురావాలని ఎల్లారెడ్డిపేట గ్రామస్థులు కోరుతున్నారు.చినుకుపడితే చాలు చిత్తడిమారుతోంది.అపరిశుభ్రతకు నిలయంగా మారింది.పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని అంటున్నారు.మైదానం బాగుంటే ఆటలు అదుకోవడానికి మహిళలు పల్లె అందాలను తిలకించడానికి ఆసక్తి చూపుతారని చెబుతున్నారు.చెట్లు అందరికి మేలు చేసేవిధంగా ఉండాలని పనికిరాని చెట్లు కోనోకార్ఫస్‌తో శ్వాసకోస సంబంధిత వ్యాదులు వచ్చే అవకాశం ఉందని పర్యవరణ వేత్తలు తెలుపుతున్నారు.ఆహ్లాదకరమైన వాతవారణం లేక తీవ్ర ఉక్కపోతతో బాదలు అనుభవిస్తున్నమని అంటున్నారు.త్వరితగతిన మండల అధికారులు జిల్లా అధికారులతో మాట్లాడి మరమ్మత్తులకు నిదులు వెచ్చించి బాగుచేయాలని ఎల్లారెడ్డిపేట మండల వాసులు కోరుతున్నారు.

## యువత విద్య, ఉపాధి అవకాశాల మెరుగుకు కృషి

* గోదావరిఖనిలో మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమం, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారిగా గోదావరిఖనికి వచ్చిన సింగరేణి ప్రాంత బిడ్డ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘన స్వాగతం పలికారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆటపాటలతో ర్యాలీ సందడిగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితుడు లక్ష్మణ్‌కుమార్ మంత్రి కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తానన్నారు. ప్రధానంగా మౌలిక వసతులు కల్పించడంతోపాటు యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలన అభివృద్ధి ప్రజలకు వివరించాలి



**ప్రజాపక్షం/రామడుగు:** భారత ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్లలో జరిగిన అభివృద్ధి ప్రధానిగా ఆయన చేసిన పాలన తీరును ప్రజలకు వివరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నెబోయిన ఓదెలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వైశ్యభవన్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువ చోటు చేసుకుందని, కాంగ్రెస్ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోడీ రవీందర్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ తిరుపతి రెడ్డి, మంల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురెళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్, గుంట అశోక్, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మ ణ్, బండారి శ్రీనివాస్, ఐటి సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్, నాయకులు బద్ధం లక్ష్మారెడ్డి, మునిగంటి శ్రీనివాస్ చారి, కారుపాకల అంజిబాబు, బూత్ కమిటీ అధ్యక్షుడు తదితరులున్నారు.

## లంబాడిపల్లె రెడ్డి సంఘం అధ్యక్షుడిగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నిక



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన రెడ్డి సంఘం సమావేశంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అనుమండ్ల కనకరెడ్డి, నల్లాల రాజిరెడ్డి, కార్యదర్శిగా కాటం రత్నాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా నాగెల్లి రాజిరెడ్డి, డైరెక్టర్లుగా శ్యామకూర సంపత్ రెడ్డి, శ్యామకూర మోహన్ రెడ్డి, కాటం శ్రీనివాస్ రెడ్డి, కాటం రవీందర్ రెడ్డిలను ఎన్నుకున్నారు. రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డిలు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ అధ్యక్షుడు పింగిలి సంపత్ రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఐకమత్యంతో సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంది రాజిరెడ్డి, మాజీ అధ్యక్షుడు నల్లాల మధుసూధన్ రెడ్డి, మోరపల్లి సంపత్ రెడ్డి, రాజిరెడ్డి, కాట శ్రీనివాస్ రెడ్డి, అనుముల శ్రీకాంత్ రెడ్డి, జంగా రమణారెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, పింగిలి రాంరెడ్డి, కర్ర అశోక్ రెడ్డి, బంగాళా రాఘువరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కన్‌సింగ్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల తహసీల్ కార్యాలయం భవన నిర్మాణానికి రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఆదివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రూ.కోటి వ్యయంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. కార్యాలయంలోని 7 విభాగాల గదులను ఏర్పాటు చేసేందుకు అన్ని వసతులతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతిమణి మనాలి ఠాకూర్, తహసీల్దారు సునీత, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కారు పాలన




**ప్రజాపక్షం/గంగాధర:** కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. బిజెపి పిలుపుమేరకు ఆదివారం గంగాధర మండల బిజెపి అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆద్వర్యంలో సంకల్ప సభ జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వాగ్దానాలన్నీ కార్యచరణగా మార్చి సంక్షేమం నుంచి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో ఇటీవల జరిగి ఆపరేషన్ సింధూర్‌తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రదాని మోడీ చూపెట్టారన్నారు. 370 ఆర్టికల్, నోట్ల రద్దు, జీఎస్టీ, మేకిన్ ఇండియా, ఆత్మ నిర్బర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక, సాహసోపేత నిర్ణయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని, బిఆర్ఎస్ అవుట్‌డేటెడ్ పార్టీ అయ్యిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదన్నారు. చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దూలం కళ్యాణ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి, తదితరులున్నారు.

## పోలీసులపై తప్పుడు ఆరోపణలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** మండలంలోని రూప్లాతండాకు చెందిన బీను అనే వ్యక్తి పోలీసులు తనను కోట్టారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎస్ఐ మహేష ఓ ప్రకటనలో తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రూప్లాతండాకు చెందిన గుగులోత్ రాము వృత్తిరిత్యా హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంటాడు.ఈ నెల 13న పూజా ఉన్నందున తన స్వగ్రామానికి వచ్చాడు.గత కోంతకాలంగా తన తండ్రి బీనుకు రాముకు గోడవలు ఉన్నాయని ఈదే క్రమంలో మద్యంసేవించి బీను తన భార్య,కూతురుని నోటికి వచ్చిన మాటలు తట్టడంతో పాటు కోట్టాడని అన్నారు.ఇట్టి విషయంలో శనివారం నాడు రాము డైయిల్ 100కు కాల్ చెయడంతో పోలీసులుతండాకు వెళ్ళారు.బీను వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన కోడుకు ఇచ్చిన ఫిర్యాదు తీసుకోవద్దంటు పోలీసులతో వాగ్వివాదం చెయడంతో పాటు పోలీసులతో అసభ్యంగా ప్రవర్తించాడు.తన భార్య ,కూతురిని బయటకి పంపియండి అంటూ పోలీసులపై ఆరుస్తు వారిని చూసుకుంటా అంటూ వారిని బయబ్యాంతులకు గురిచేశాడు.దీనిని దృష్టిలో పెట్టుకోని బీను పోలీసులు తనను కోట్టారంటు పోలీసులపై తప్పుడు ఆరోపనలు చేస్తున్నాడని అన్నారు.రాము ఫిర్యాదు మేరకు బీసుపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండలంలోని నవాబుపేట ప్రభుత్వ పాఠశాల 1999 2000వ పదవ తరగతికి చెందిన దాదాపు 70 మంది పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలకు ఒకే వేదికపై ఆదివారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకుని పెద్ద ఎత్తున సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని రోజంతా సంతోషంగా ఆడుతూ పాడుతూ గడిపారు. నాడు చదువు చెప్పిన గురువులకు శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తోచిన సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు. గురువులు రాజిరెడ్డి, లింగారెడ్డి, హరికిషన్, అంజిరెడ్డి, శ్రీవాణి, పూర్వ విధ్యార్థులు సిద్దుల సుదర్శన్ యాదవ్, చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ మక్బుల్ పాషా, బోయిని సంపత్, గూళ్ల కిష్టయ్య, బత్తిని వెంకటేశ్వర్, కూతురు రాజిరెడ్డి, కర్నాల శ్రీనివాస్, గూళ్ల తిరుపతి, కూతురు శ్రీకాంత్ రెడ్డి, దామ శ్రీనివాస్, బుర్ర రాజు, బుర్ర శ్రీనివాస్, జాగిరి కుమార స్వామి, చంద్రశేఖర్, గూల్ల శ్రీకాంత్, బత్తిని శ్రీను, రజిత, జోష్న, వీర వనిత, సుజాత, అనిత, సరళ, శ్రీలత, సబిత తదితరులున్నారు.

## ఇల్లందకుంటలో డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుడు కనుమల్ల సంపత్ ఆద్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సంధర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు, దేవస్థాన డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మడిపెల్లి గ్రామంలో మజీద్ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని ముస్లిం కులం, మస్జిద్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మహమ్మద్ యాకూబ్, అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ రజాక్, సెక్రటరీగా మహమ్మద్ మహమూద్, జనరల్ సెక్రటరీగా మహమ్మద్ సాదిక్, కోశాధికారిగా మహమ్మద్ రహమాన్, సలహాదారుడిగా మహమ్మద్ అజ్మీర్, కమిటీ సభ్యులుగా అల్లావుద్దీన్ జాఫర్, చాంద్ పాషా, రియాజ్, నబీ సాబ్ అజీజ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రూ.5000 ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండల కేంద్రంలోని గౌడ కులానికి చెందిన పొన్నం స్వప్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం గౌడ యువజన సంఘం ఆద్వర్యంలో వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరమాండ్ల గంగయ్య, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె గంగరాజు, ముద్దం తిరుపతి, పూదరి మధు, మేడి రాకేష్, బొమ్మగాని రంజిత్, గుర్రం సాయి, బుర్ర హరీష్, బొడిగె శ్రీనివాస్, శ్రావణ్‌లు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె జిల్లా సహాయక కార్యదర్శిగా గౌస్ పాషా ఎన్నిక

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) పెద్దపెల్లి జిల్లా సహాయక కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లా ప్రజాపక్షం స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ గౌస్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికలకావడం పట్ల పెద్దపెల్లి జిల్లాలోని వివిధ మండలాల ప్రజాపక్షం పాత్రికేయులతో పాటు వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ లబ్దిదారుల లిస్టును రీ చెక్ చేయాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో ఇందిరమ్మ లబ్దిదారుల జాబితాను రీ ఎంక్వయిరీ చేయాలని జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు అన్నారు. జమ్మికుంటలో ఆదివారం జనతాదళ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు అడ్లూరి మాట్లాడుతూ పట్టణంలోని ఇందిరానగర్ అయ్యప్ప టెంపుల్ ప్రాంతంలో గతంలో చాలా మంది ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాలను పొంది ఉన్నారని, కొంత మందికి సొంత స్థలాలు ఉండి ఇండ్లను నిర్మించుకుని ఉన్నప్పటికీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, అధికారులను తప్పుదోవ పట్టించే విధంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వాల నుంచి లబ్దిపొందిన వారే తిరిగి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మరోసారా పొంది ప్రభుత్వంలోని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కలెక్టర్, ఇంచార్జి మంత్రి దృష్టి సారించి ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా చూడాలని, ఇందిరమ్మ పథకాన్ని అట్టడుగు వర్గాల నిజమైన అర్హులకు దక్కేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలాదిగా దరఖాస్తుల వస్తే కేవలం రెండు వందల లోపే ప్రొసీడింగ్‌లను పంపిణీ చేయడం సరికాదని అర్హులైన నిరుపేద కుటుంబాల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా ప్రభుత్వం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లకు నిధులను మంజూరు చేస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లకు తామే నిధులు ఇస్తున్నామని ప్రకటన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, నిరుపేదలు ఐదు లక్షల రూపాయలు పెట్టి ఎలా నిర్మించుకుంటారని, సరైన సమయంలో బిల్లులు చెల్లించకపోతే వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కోసం మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు కూడా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో ఓట్ల కోసం ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇలాంటి హామీలను ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికలకు ముందే రాజీవ్ వికాసం లబ్ధిదారులకు నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ, బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, సీనియర్ నాయకులు కోరుట్ల రాములు, పిట్ల సాయిరాం, యువ నాయకులు ఇల్లెందుల మనోజ్, కొండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వనభోజనాలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గంగపుత్రులు సంఘ భవనం వద్ద నుండి ఆదివారం మహిళలు బోనం, చల్ల ముంతలతో డప్పు చప్పుళ్ల మధ్యన గంగపుత్రులు మహాలక్ష్మి, పెద్దమ్మ ఆలయాల వద్దకు చేరుకుని అమ్మవార్లకు బోనము సమర్పించి వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు మంచిగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ శంకర్, నూతికట్టు గంగాధర్, వాల్గొట్ నరేష్, కూనింటి నరేందర్, కల్లెడ రాజశేఖర్, కల్లెడ రాజశేఖర్, కల్లెడ సాయికుమార్, తోపారపు ప్రవీణ్, జింక నరేష్, పల్లికొండ శివ, జింక బాలకృష్ణ, దుబ్బాక గంగప్రసాద్, తోపారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**ప్రజాపక్షం/ముత్తారంం:** చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఆదివారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రం లోని గ్రామపంచాయితీ కార్యాలయంలో చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో , రేనే హాస్పిటల్ మంథని వారి సహకారం తో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శిబిరం లో బీపీ, షుగర్, ఈ సి జి వంటి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది.గ్రామ ప్రజలకి ఈ సౌకర్యం కలిపించినందుకు పలువురు హాస్పిటల్ యాజమాన్యంకు,ట్రస్ట్ చైర్మన్ లకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ,రేనీ హాస్పిటల్ డాక్టర్ వి లక్ష్మీ నారాయణ, మండల అధ్యక్షులు మారం శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు బిరుదు గట్టయ్య, పెయ్యాల కుమార్, కొమురయ్య, రమేష్,బియ్యని శ్రీనివాస్ మరియు వైద్య సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ హత్యకాండను ఆపాలి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** మావోయిస్టుల అణిచివేత పేరిటా కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ హత్యకాండను వెంటనే ఆపాలని కోరుతూ వామపక్షాల పార్టీల నాయకులు హైదరాబాద్‌లో ఈనెల 17న చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం గోదావరిఖనిలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. వామపక్ష పార్టీల నాయకులతోపాటు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఐ.కృష్ణ, సీపీఐ నాయకులు శనిగరం చంద్రశేఖర్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడారు. కాల్పుల విరమణను ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలను వెంటనే ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈనెల 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదునూరి నరేష్, జి.సత్యనారాయణరెడ్డి, తోకల రమేష్, ఈ.రామకృష్ణ, ఐ.రాజేశం, బి.రాజన్న, వైకుంఠం, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇండ్లు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఇందిరమ్మ ఇండ్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. అనంతరం లబ్దిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను నర్సింగరావు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదింటి వారి సొంత కల ను నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనునిత్యం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తుందని అన్నారు. ఎవరైతే మండలంలో ముందుగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తారో తాను సొంతంగా వారికి రూ. 10116/ అందిస్తానని నర్సింగరావు ప్రకటించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగాం గంగారాం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు క్యాతం తిరుపతి రెడ్డి, విండో చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు వేదికను పరిశీలిస్తున్న ఎంపిడిఒ



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రైతు వేదికల్లో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించినట్లు జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం జిల్లాలోని 15 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మరో 29 రైతు వేదికల్లో ఈ నెల 16 సోమవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక్ష ప్రసారం రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక్ష ప్రసారం చేయనుందని ఇందులో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని వంజరి గ్రామ రైతు వేదికలో ప్రత్యేక్ష కార్యక్రమానికి కాగజ్‌నగర్ ఎంఎఒ రామకృష్ణ, మోసం రైతువేదికకు కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్‌ను, రాస్పల్లి రైతు వేదికకు కాగజ్‌నగర్ తహసీల్దార్ మధుకర్‌ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఆయా రైతు వేదికల్లో రైతు భరోసా ప్రత్యేక్ష ప్రకార కార్యక్రమానికి ఆయా గ్రామాల రైతులు హాజరు కావాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు జరగనున్న వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యేక్ష ప్రసారానికి సంబంధించి మండలంలోని మోసం గ్రామ పంచాయతీ పరిధిలోని దుర్గానగర్ రైతు వేదికను కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ పరిశీలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## హనుమన్ ఆలయ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** అంతర్గాం మండల కేంద్రంలో పురాతన హనుమన్ విగ్రహం నెలకొన్న చోట ఆలయ నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. బిజెపి మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో హనుమన్ విగ్రహానికి పూజలు చేశారు. విగ్రహం చుట్టూ ఉన్న చెట్లు, పొదలను తొలగించి చదును చేశారు. పూర్తిస్థాయిలో ఆలయ నిర్మాణ పనులకు భక్తులు, దాతలతోపాటు ప్రభుత్వ అధికారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి, హిందూ సంఘాల నాయకులు లోకనాథం, యాదవరెడ్డి, మహేష్‌గౌడ్, రమేష్, మోహన్‌రావు, శ్రీను, మల్లారెడ్డి, మాడ ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## నేడు ఎల్లారెడ్డిపేటలో రెవెన్యూ సదస్సు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట లో రెవిన్యూ సదస్సు ఉందని గ్రామపంచాయితి కార్యాలయ ఆవరణలో కలదని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ తెలిపారు.ఈ సదస్సులో రీసర్వే,భూముల అసైన్డ్,సీసీఆర్‌సి కార్డులు,భూకబ్జా లాంటి వివరాల పిర్యాదులు స్వీకరించబడతాయని అన్నారు.రెవిన్యూ అధికారులు ముఖ్యఅతిథులుగా హాజరై వివరాలను పొందుపరచి న్యాయ పరిష్కార దిశగా సదస్సు యొక్క నిర్ణయమన్నారు.దరణి స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రజాప్రభుత్వం తీసుకవచ్చిందని అధికారులు మీడియాతో పేర్కొన్నారు.

## మున్నూరు కాపు కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండల మున్నూరు కాపు కార్యవర్గం కొరకు ఆదివారం ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులు గా నెళ్ళ రాజేశ్వర్ రెడ్డి,అధ్యక్షుడు గా లంబాడుపెల్లి గ్రామానికి చెందిన మారాటి సత్తయ్య,ఉపాధ్యక్షులుగా నులుగొండ సురేష్, రౌతు రవి,ప్రధాన కార్యదర్శిగా వెలుగొండ గంగాధర్, దిండు ప్రవీణ్,కోశాధికారి మరాఠి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శులుగా దొనకంటి గంగాధర్,గాండ్ల మల్లేశం,మల్లేశం, సలహాదారులుగా కొల్లూరి గంగాధర్,మీడియా కన్వీనర్ వంగల రమేష్,ప్రచార కార్యదర్శి ముద్దం శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.

## గెదె మృతి

**ప్రజాఫక్షం /భీమ్‌గల్:** ఏర్గట్ల మండల కేంద్రంలో విద్యుత్ తీగలు తెగిపడి గెదెమృతి చెందింది.మండల కేంద్రానికి చెందిన మునిమాణిక్యం శ్రీనివాస్‌కు చెందిన గెదె గ్రామ శివారులోని ఎల్లమ్మ చెరువు వద్ద మెతకి వెళ్ళగా పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం పైన ఉన్న తీగలు తెగి గెదెపై పడగా అది అక్కడికక్కడే మృతి చెందిందని పశువైద్యాదికారి తెలిపారు .దీనితో రైతుకు ఎనభైవేల ఆస్తినష్టం వాటిలిందని అన్నారు.

## కుల సంఘాలకు ప్రొసీడింగ్ కాపీల అందజేత

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతుందని బాల్కోండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముత్యాల సునీల్ రెడ్డి అన్నారు.ఆదివారం నాడు మోర్తాడ్ మండల కేంద్రలోని ప్రజా నిలయంలో ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన పద్మశాలి,కురుమ,,గుండ్ల,ఎస్‌సి మాదిగ సంఘాలకు ఎస్‌డిఎఫ్ నిధుల నుండి మంజూరైన పద్దెనిమిది లోల రూపాయల ప్రొసీడింగ్ కాపీలను సంఘాల సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ రెడ్డి మాట్లడుతు నియోజక వర్గంలో అన్ని కుల సంఘాల అభ్యున్నతికి తన వంతు సహయ సహకారాలు ఉంటాయని తెలపారు.

ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల సభ్యులు సునీల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.మరిన్న నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకులంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమా దేవారెడ్డి,గ్రామశాఖా అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి,కుల సంఘాల సభ్యులు ,నాయకలు తదితరులు ఉన్నారు.



## మందమర్రి పద్మశాలీ అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్ ఘన విజయం

ప్రజాపక్షం / మందమర్రి : మందమర్రి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికల లో బత్తుల శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి బత్తుల సతీష్‌పై 148 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ ఎన్నిక ఆది వారం జరిగింది. మొత్తం పోలైన 392 ఓట్లలో బత్తుల శ్రీనివాస్‌కు 262 ఓట్లు రాగా, బత్తుల సతీష్‌కు 114 ఓట్లు, నాగేం దర్‌కు 11 ఓట్లు లభించాయి. తనపై విశ్వా సంతో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న పద్మశాలి కుల బాంధవులకు బత్తుల శ్రీని వాస్ ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభి వృద్ధికి మరింత బాధ్యతగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాగా, అధ్యక్ష ఎన్నికలకు ముందే దానపల్లి తిరుపతి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఎన్నికల కార్యనిర్వాహక సభ్యులు

## మోర్తాడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నిక

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో యూత్ కాం గ్రెస్ టౌన్ అధ్యక్షుడిగా అర్గుల్ రమేష్ ను నియమించారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ ఆదేశా లతో మోర్తాడ్ ఫైన్ మాన్ కమిటీ సభ్యులు, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, మోర్తాడ్ మండల యూత్ అధ్యక్షుడు మనోజ్ ల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ మేరకు టౌన్ అధ్య క్షుడు రమేష్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు కృషి చేసిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నా న్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి చేస్తానన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం ముఖ్యమం త్రి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు విక లాంగుల వివాహ ఖర్చులకు లక్ష రూపా యలకు పెంచినందుకు పాలాభిషేకం చేశా రు. గతంలో రూ. 50 వేలు ఇచ్చేవారు. దా నిని ప్రస్తుతం లక్ష రూపాయలకు పెంచా రు. ఈ కార్యక్రమంలో మహిపాల్, భూమే శ్వర్, నిఖిల్, మన్నెసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే రైతు నేస్తంలో రైతులతో ముఖాముఖీ

ప్రజాపక్షం / నందిపేట్ : రాష్ట్రంలోని 1031 రైతు వేదికల ద్వారా సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్య మంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమ ఉంటుందని చింరాజ్‌పల్లి విఠల్ విజయ్ తెలిపారు. అన్ని రైతు వేదికలలో ప్రత్యేక ప్రసారం ఉంటుందని రైతులు, పత్రికా విలే కరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని మండల వ్యవసాయాధికారి జ్యోత్స్న భ వాని తెలిపారు.

## లయన్స్ యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ చైర్మన్‌గా విజయానంద్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : లయన్స్ డ్రగ్స్ ని యంత్రణ అవగాహన చైర్మన్‌గా జిల్కార్ విజయానంద్‌ను నియమించారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320డి ప్రిలిఇనరీ క్యా బినెట్ సమావేశంలో 202526 గవర్నర్ లయన్ అమర్‌నా థ్‌రావు 202526 సంవత్సరానికి యాంటి డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాల జిల్లా చైర్మన్‌గా జిల్కార్ విజయానంద్‌ను నియమించారు. ప్రస్తుతం జోన్ చైర్మన్‌గా లయన్స్ క్లబ్ ఇందూరు పూర్వ అధ్యక్షులుగా విజయానంద్ వ్యవహారి చారు. మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలను వివరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించవలేయాలని ఈ సంద



ర్భంగా అమర్‌నాథ్‌రావు యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ చైర్మన్ విజయానంద్‌కు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ నర్సింహారాజు, జిల్లా కోశాధికారి మర్రి ప్రవీన్, జిల్లా కేబినెట్ అధికారులు ఢీకొండ యాదగిరి, లక్ష్మీ నారా యణ, కరిపె రవీందర్, రమేష్ కులకర్ణి పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీత అశోక్ మహుల్కర్ కు సన్మానం

ప్రజాపక్షం/ వాంకిడి : భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు, సంత్ కబీర్ దాస్ 2025 జాతీయ స్థాయి అవార్డు గ్రహీత అశోక్ మహుల్కర్కు ఆదివారం వాంకిడి లోని జెత్వాన్ బుద్ధ విహార్‌లో ఘన సన్మానం జరిగింది. భా రతీయ బౌద్ధ మహాసభ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం, సిద్ధార్థ యువజన సంఘం సంయుక్తం గా సన్మానాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ వాంకిడి మండల అధ్యక్షులు జయరాం ఉప్రే మాట్లాడుతూ అణగారిన దళిత సమాజాన్ని చైతన్యం చేయ డానికి అశోక్ మహుల్కర్ నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ నెల 12న ఆయనకు సంత్ కబీర్ దాస్ జాతీయ పురస్కారం లభించిందని తెలిపారు. సమాజంలోని పెద్దలందరూ సమాజ ఉన్నతి కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చా రు. సిపిఐ రాష్ట్ర నాయకులు గోపినాథ్ మాట్లాడుతూ బుద్ధు డు, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచే యాలని సూచించారు. బౌద్ధ ఉపాసకులు పాండు జాడే



మాట్లాడుతూ.. తథాగత్ భగవాన్ బుద్ధుడు, సంత్ కబీర్ దాస్, సంత్ గాడ్గే బాబా, జ్యోతిబా పూలేలను అంబేద్కర్ తన గురువులుగా భావించి దేశ ప్రజల కోసం పని చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి పట్వారీ, ప్రధాన కార్య దర్శి ఉప్రే విజయ్, మాజీ ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు హంస రాజ్, సమాజ్ అధ్యక్షులు రా జేశ్వర, దుర్గం శ్యామ్ రావు, మాజీ అధ్యక్షులు విలాస్, రా జేంద్రప్రసాద్, కార్యదర్శి ప్రతాప్, నాయకులు రోషన్, అ రుణ్, మాజీ ఎంపిటిసి తూఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## దాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆత్మీయ సమ్మేళనం..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : దాత్తాద శ్రీవైష్ణవ సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక నాయుడువాడలో గల సంఘ భవనంలో ఏర్పాటు చేశారు.వివిధ రంగాలలో పదవి విరమణ పొందిన వారిని అలాగే అవార్డు పొందిన వారిని,అత్యధిక మార్కులు పొందిన వారిని ఘనంగా సన్మానించుకున్నారు.అనంతరం గౌరవాధ్యక్షుడు దాస్యం లింబగిరి స్వామి,డివిజన్ గౌరవ అధ్యక్షుడు తిరుక్కోవెల నారాయణస్వామి,జిల్లా,డివిజన్ వకుళా భరణం మధుసూదన్,దాస్యం కృష్ణ స్వామి,ప్రధాన కార్యదర్శి అనంతశయన మనోహర్ స్వామి వారు ఈ



సందర్భంగా మాట్లాడుతూ సంఘం యొక్క అభ్యున్నతికై పాటుపడాలని వివరించారు.ఈ కార్యక్రమంలో తిరుక్కో వెల సుదర్శన స్వామి,వకుళాభరణం కృష్ణమూర్తి,తిరునగిరి లక్ష్మ ణస్వామి,బండపాటి సంతోష్ తిరుక్కోవెల వినోద్, తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పొద్దుటూరి నారాయణ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాపక్షం / ఆర్మూర్ : మండలంలోని హరిపూర్ (పల్లె) గ్రామంలో ఉన్న ప్రైమరీ పాఠశాలకు పెర్కిట్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు పొద్దుటూరి రుక్మారెడ్డి పెద్ద కుమా రుడు, వ్యాపారవేత్త నారాయణ రెడ్డి ఎనలేని సేవలు చేస్తు న్నారు. ఈ విద్యాసంవత్సరంలో ప్రైమరీ పాఠశాలలో చదు వుతున్న పిల్లలకు సుమారు రూ. 2 లక్షలతో స్కూల్ భవనా నికి పెయింటింగ్ వేయించి ఏకరూప దుస్తులతో పాటు ఆట వస్తువులు, బెంచీలు వితరణ చేశారు. హరిపూర్ పల్లె గ్రామానికి వారి తండ్రికి ఉన్న సంబంధాన్ని కుమారుడు పొద్దుటూరి నారాయణ రెడ్డి కూడా గ్రామస్తులతో ప్రేమ ఆప్యాయత సంబంధాలు కొనసాగించడం, పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. అదే విధంగా ఆదివారం గ్రామంలో ఉన్న ప్రైమరీ పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయులు గంగారాంను ఇంకా పాఠశాలకు ఏమేమి అవసరాలున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గంగారాం పొద్దుటూరి నారాయణ రెడ్డికి శాలువాతో సత్క రించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమైతేనే నిరుపేదలకు మెరుగైన విద్య అందుతుందన్నారు. పాఠ శాల అభివృద్ధికి తనకు తోచిన సహాయాన్ని అందిస్తానని వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎల్ల రంజిత్, నవనాథపురం (ఆర్మూర్) ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దెమ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్సన్, ఉపాధ్యక్షుడు జోరిగె ధర్మయ్య, రామాలయ కమిటీ కోశాధికారి కపిల్ గౌడ్, పూజారి శ్రీని వాస్, రాగం నరేష్, అంకమల్ల రాజ్‌కుమార్, బిట్ల తిరు పతి, తదితరులు పాల్గొన్నారు.

## భీమన్ మాస్టర్ ఐదవ వర్ధంతి



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :ఇందూరు నటరాజు అభినయ రారాజు భీమన్ మాస్టర్ ఐదవ వర్ధంతి సంద ర్భంగా వారి సేవలను స్మరించుకున్న శిష్యులు, కుటుంబ సభ్యులు ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తర్వాత ద్వారకనగర్‌లో భీమన్ నృత్యానికేతన్‌లో వారి చిత్రపటానికి నివాళులర్పిస్తూ నృత్యాలు చేశారు. ఇందూరు యువత సంస్థ సాయిబాబు మాట్లాడుతూ ఇందూరు నగ రానికి శాస్త్రీయ నృత్యాన్ని పరిచయం చేసింది. ఇందూరు కీర్తి దిశదిశలు తీసుకెళ్లిన ఘనత భీమన్ మాస్టర్‌దని జోహార్ పలికారు. కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ వినయ్ మాస్టర్, అమృత్ మాస్టర్, సతీష మాస్టర్, శ్రీనివాస్‌రెడ్డి మాస్టర్, గీతాంజలి జానపద గాయకుడు నవీన్ గానం చేశాడు. భీమన్ నృత్యానికేతన్ స్థాపకుడు రాజేష్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా 17న మహాధర్నా



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగిస్తున్న ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమో క్రసీ జిల్లా కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ, పాకిస్తాన్‌తో శాంతి చర్చలకు సిద్ధపడిన కేంద్ర ప్రభుత్వం, ఈ దేశంలో భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగి పోరాటాలు చేస్తున్న మావోయిస్టులతో ఎందుకు శాంతి చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. హైదరాబా ద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఈ మహాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు జాదవ్ రాజేందర్, పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి తదిత రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ధర్మ ప్రచార సభ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం / కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కార్యవర్గ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో నారాయణతోడ్‌లో నిర్మిస్తున్న అన్న దాన మందిరం గురించి చర్చించారు. శబరిమల ఆలయం తెరిచి ఉన్నా లేకపోయినా, ప్రతిరోజు నారాయణతోడ్‌లో అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సభ అభివృద్ధి గురించి కూడా చర్చించి, జిల్లా కార్యవ ర్గంలో ఖాళీగా ఉన్న పదవులను భర్తీ చేశారు. నీలి సతీష్ కుమార్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా, అటికేటి రామన్నను జిల్లా సహాయ కార్యద ర్శిగా, శంకర్ గౌడ్, నంది సాయి కృష్ణలను కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కోశాధికారి పోతురాజుల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టపల్లి సంపత్ రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి భూతం రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈదులపల్లి జ్యోతిష్ బాబు, జిల్లా కార్యదర్శి కుంచాల విజయకుమార్, కోశాధికారి కారం సాయికు మార్, గౌరవ అధ్యక్షులు తులసీదాస్, కార్యవర్గ సభ్యులు శంక రయ్య వెంకట్ గౌడ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి డైరెక్టర్ హరీష్ కుమార్ కిడ్నాప్ కలకలం..

ప్రజాపక్షం/మామడ : ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(డిసీసీబీ) డైరెక్టర్ టీఆర్ఎస్ నాయకుడు చిక్యాల హరీష్ కుమార్ కిడ్నాప్ ఆదివారంనాడు తెల్లవారుజామున కలకలం రేపింది.మామడ మండలంలోని పోన్కల్ గ్రామానికి చెందిన హరీష్ కుమార్ ను శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత,ఆదివారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల ప్రాంతంలో గుర్తుతె లియని వ్యక్తులు ఆయన నివాసం నుంచి కిడ్నాప్ చేశారు. దుండ గులు హరీష్ కుమార్‌ను నిద్రలేపి వాహనంలో ఎక్కించు కొని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.మూడు కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగంతకులు కారులో హైదరాబాద్ వైపు తరలిం చారు.ఈ క్రమంలో హరీష్ కుమార్ తన సన్నిహితులకు ఫోన్ చేసి కొంత నగదు కావాలని కోరినట్లు కూడా సమాచారం..కిడ్నాప్ లో భాగంగా హైదరాబాద్ వైపు వెళుతున్న కారు తూ ప్రాన్ టోల్ ప్లాజా వద్ద ఆగిన సమయంలో హరీష్ కుమార్ చాకచక్యంగా కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకున్నారు. అక్కడి నుండి నేరుగా తూప్రాన్ పోలీస్ స్టేషన్ ను వెళ్లి జరిగిన సంఘటన గురించి పోలీసులకు వివరించారు.తూప్రాన్ పోలీసులు మామడ పోలీసు లకు సమా చారం అందించారు.ఈ కిడ్నాప్ వెనుక హరీష్ కుమార్ కు తెలిసిన వ్యక్తులే ఉన్నారనే ప్రచారం జిల్లాలో జరుగు తోంది. ప్రస్తుతం హరీష్ కుమార్ సురక్షితంగా ఉన్నారని మామడ ఎస్సై అశోక్ తెలిపారు.తమకు సమాచారం ఉంద ని,విచారణ జరుపుతున్నామని,వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# దండోరా జెండా అణగారిన వర్గాలకు అండ



## ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ములుగు జిల్లా ఇన్‌చార్జి చాతాళ్ళ రమేష్ మాదిగ

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** 78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇన్చార్జ్ చాతాళ్ళ రమేష్ మాదిగ, ఎమ్మెస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ మాదిగలు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏం ఎస్ పి ములుగు జిల్లా కార్యదర్శి కడపాక శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని దండోరా జెండా గద్దె పరిశీలిస్తూ అనంతరం నిర్వహించిన ఏం ఆర్ ఫి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత, మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని దైర్యం కలిగింది. ఆ దైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు.కనుక జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని,దాని ద్వారా మాదిగలకు 9% రిజర్వేషన్లు దక్కాయని, ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు.అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వృద్దులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు , మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలగునవి ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు . కనుక దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాడపాక శ్యామ్ మాదిగ గడ్డమీది సంపత్ ,చంటి అనిల్, కుక్క అశోక్, గడ్డమీది రమేష్, దొమ్మటి రమేష్ గడ్డమీది భాస్కర్ మాదిగ ,గాజుల శ్రీనివాస్ గడ్డం రమేష్, సామర్ల విజేందర్ కాలేసి కిరణ్ మాదిగ వేల్పుల అనిల్ మాదిగ జీడి రమేష్ మాదిగ చిలపాక బద్రి మాదిగ రాజు మాదిగతదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజ మార్గం

### సిఐ నరేష్ కుమార్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రాజీ మార్గమే రాజమార్గమని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 13 10 కేసులు పరిష్కరించబడ్డాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఇన్ని కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. ఈ లోక్ అదలాత్ లో అధిక కేసులు పరిష్కరించడానికి కృషి చేసిన పోలీస్ సిబ్బందిని సిఐ నరేష్ కుమార్ అభినందించారు.

## పల్లా త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని బారాస నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బారాస మండల అధ్యక్షులు పింగిలి జగన్మోహన్‌రెడి ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ ఆలయంలో, ఏడు పోచమ్మ ఆలయంలో 101 కొబ్బరి కాయలు కొట్టి ముడుపులు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకొని జనగామను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస అధికార ప్రతినిధి చిలువేరు లింగం, చిన్నగోని హరిత సుదర్శన్, ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, జుంలాల్ నాయక్, బుస యాదగిరి, బత్తిని సురేందర్, రాజేశ్వర్ గౌడ్, పోచయ్య, రామరాజు, రాజయ్య, సారయ్య, మల్లయ్య, రాజు, రవి, రమేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనాలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నవంబర్ మాసంలో వచ్చే కార్తీకమాస వనభోజనాలను ఈసారి హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ అధ్యక్షతన సమాయత్త సమావేశం ఆదివారం సర్క్యూట్ హౌస్ రోడ్ లో రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ నివాసంలో నిర్వహించారు. మొట్ట మొదటిగా నిర్వహించే పద్మశాలీల కార్తీక మాస వనభోజన కార్యక్రమానికి పద్మశాలి కుల బంధువులు పెద్ద ఎత్తున హాజరై తమ విలువైన అభిప్రాయం వ్యక్తం చేసి కార్తీకమాస వనభోజన కార్యక్రమ నిర్వహణకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ కన్వీనర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం తరపున నిర్వహించబోయే కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని మీ అందరి సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమ విజయవంతంకు జిల్లాలోని అన్ని మండలాల పద్మశాలి కుల బంధువులు ముందుకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే పద్మశాలీలు తన డైనమిజాన్ని ప్రదర్శిస్తూ సమాజానికి సత్తా చూపాలని, అన్ని రంగాల్లో రాణించేలా ముందుకు సాగాలన్నారు. మార్కండేయ, పద్మశాలి నినాదాలతో పద్మశాలి కుల బాంధవులు హోరెత్తించారు. రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులు అందరి సహకారం తప్పనిసరిగా ఉండాలని, సమిష్టి సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకన్న, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కేశవమూర్తి, మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, దేవులపల్లి సాయి రాజ్, శ్యాంసుందర్, నగేష్, గోలి రవి, పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

**ప్రజాపక్షం/ వరంగల్ :** ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ అన్నారు. వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ అంబేద్కర్ సెంటర్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యభారత దేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో 2024 జనవరి నుంచి నేటి వరకు యుద్ధం ఆదివాసులతోపాటు మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను హత్యాకాండను కొనసాగిస్తుందని, రాజ్యాంగం చట్టాల పేరుతో ఆదివాసుల హక్కులను కాలరాచి ప్రజాస్వామ్య విరుద్ధంగా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. అందుకు ఆదివాసుల చట్టాన్ని తుంగల్లో తొక్కుతూ అక్కడ ఉన్నటువంటి ప్రకృతి వనరులను ఖనిజ సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూ అక్కడ ఉన్నటువంటి గిరిజన గ్రామాల్ని మావోయిస్టు పార్టీలను డెడ్లైన్ పెట్టి ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఆ విధానం రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని అందుకు రాష్ట్రంలో శాంతి చర్చల కమిటీ ఏర్పడిందని, ఈ శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మహా



ధర్నాను ఇందిరాపార్క్ దగ్గర జరపాలని ఈనెల 17న జరిపేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి .అందులో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, బుద్ధిజీవులు అందరు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసిఎల్సి నుంచి కాంపల్లి ప్రవీణ్, జిల్లా నాయకులు గుడికందుల క్రాంతి, పిడిఎం జిల్లా నాయకులు,ఆర్‌సిఎస్ జిల్లా అధ్యక్షులు జన్నుకుమార్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నగర కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు , టిఎన్ స్వామి, వెంకటస్వామి. మానవ హక్కుల సంఘం జిల్లా నాయకులు పాలకుర్తి సత్యనారాయణ , నలిగంటి పాల్ , అరుణోదయ సాంకృతిక సమైక్యరాష్ట్ర నాయకులు నలిగంటిబ్ , చంద్రమౌళి , రాజేందర్, శ్యామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త రమేష్‌కు మహిళల సన్మానం



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త ఈదునూరి రమేష్, ప్రత్యేకమైన చొరవతో మండల కేంద్రంలోని ముస్లింల సహకారంతో మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చల్ల శ్రీపాల్ రెడ్డి ఆర్థిక సహాయంతో మహిళలకు ఉచితంగా కొట్టు శిక్షణ, మగ్గం వర్క్,కేంద్రాన్ని ఏర్పాటు చేసి విజయవంతంగా కుట్టు శిక్షణ ముగిసిన అనంతరం శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన నిర్వాహకులు.ఆ మహిళలు మా అందరి కోసం శ్రమించి మా ఉపాధి కోసం కట్టు శిక్షణలో మగ్గం వర్క్ లో, ఉచిత శిక్షణ ఇప్పించిన రమేష్ ను సన్మానించారు. ఈదునూరి రమేష్ మాట్లాడుతూ, చల్లా శ్రీపాల్ రెడ్డి ఆర్థిక సహాయంతో స్థానిక మైనార్టీ సోదరుల ప్రోత్సాహంతో విజయవంతంగా కుట్టు శిక్షణ పూర్తి చేశామని, మారో మారో 50 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టుమిషన్లు కూడా పంపిణీ చేయాలనే సంకల్పంతో ముందుకు రాబోతున్నామని ఆయన అన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చిన్ననాటి మిత్రబృందం సాయం



**ప్రజాపక్షం/గూడూరు:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏదుల ఆదినారాయణ కుటుంబానికి తన చిన్ననాటి మిత్రులు 199192 టెన్త్ బ్యాచ్ ఆదినారాయణ దశదిన కర్మాకు హాజరై రూ.50వేలు ఆర్థిక సాయం చేశారు. వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేస్తూ మిత్రబృందం రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు కొనకంచి నాగమల్లేశ్వరావు,కోరె పాపయ్య, బత్తుల లక్ష్మణ్, మేడి వల్లేష్,నేరెళ్ళ వేమన, పింగిలి సాయిరెడ్డి, నూకల ఉపేందర్, కుండె కిషన్, చిన్నబోయిన లక్ష్మణ్, సదువాల వీరస్వామి, పొన్నం మల్లేష్, బొమ్మగాని సాంబయ్య, తండ యాకాంబరం, ఈసం రమేష్, చుంచా బాలయ్య, మరుపాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తాడిశెట్టి విద్యాసాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ మాజీ సిటీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్‌కు పలువురు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో ఉండడంతో పాటు ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిండికేట్ బ్యాంక్ మేనేజర్ నగేష్, సిద్దు ,విష్ణు, ప్రణయ్, దేవా, తోట బిక్షపతి, కపిల్ ,కుక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

# 29 నుంచి తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మహాసభలు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఈనెల జూన్ 29,30, 2025 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ హనుమకొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరించారు.2010 అక్టోబర్ 9న ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఏర్పడి గడిచిన 15 సవత్సరాలుగా ఆదివాసీలు, దళితులు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, మైనారిటీలు, విధ్యార్థులు, రైతులు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రధాన ఎజెండగా ఏర్పరుచుకొని వాటి మౌలిక పరిస్కారం కోసం టిపిఎఫ్ పని చేస్తున్నదని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. టిపిఎఫ్ వ్యస్థాపకులు అమరులు ప్రజా యుద్ధ నౌక గద్దర్, ఆకుల భూమయ్య, పులి మామిడి మద్దిలేటి లాంటి ఆదర్శ నాయకులు నెలకొల్పిన విలువల పైన వారి ఆశయాలను కొనసాగించటం కోసం నిర్వీరామ కృషి చేస్తున్నదన్నారు. సమస్యల పరిస్కారం కోసం పాలకులను ప్రశ్నిస్తే ప్రజలను సంఘ విద్రోహ శక్తులుగా, చిత్రీకరించి ఈ పోరాటలకు మద్దతుగా వున్నా టిపిఎఫ్ లాంటి సంఘాలను చట్టవ్యతిరేక సంస్థలుగా ప్రకటించి నిర్భందాన్ని కొనసాగిస్తున్నారని, రాజ్యాంగం పరిధిలో పరిష్కారం కావాల్సిన ప్రజల మౌలిక సమస్యలు ఎందుకు ఇంత కాలంగా పరిష్కారానికి నోచుకోలేదో పాలకులు ఆలోచించుకోవాలని, సమాజంలో దోపిడీ, అణిచివేత వున్నంతవరకు ప్రజా ఉద్యమాలు, ఉద్యమకారులు ఉంటారని పాలకులు గుర్తించుకోవాలన్నారు.టిపిఎఫ్ లాంటి సంస్థలు నిరంతరం ప్రజల వైపు నిలబడి నిత్యం ప్రజలతో వుంటాయని, ఇలాంటి సంఘాలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కార్మికులు, విద్యార్థులు అందరిచాలని పిలిపునిచ్చారు.ఈ నెల 29,30 తేదీలలో వరంగల్ పట్టణంలో జరుపు కోబోయే రాష్ట్ర 4వ మహా సభలను వియవంతం చేయుటకు అన్ని వర్గాల ప్రజలు హార్దిక, ఆర్థిక సహాయ సహకారాలు అంధిచి ముందుండాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం, రాష్ట్ర కో కన్వీనర్ సంజీవరావు, అంబ టి అంబన్న, వరంగల్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జనగామ జిల్లా అద్యక్షుడు పాకాల వెంకన్న, కార్యదర్శి కడమంచి యాకన్నా, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుద్దాల నాగరాజు, టిఏకేఎస్ రాష్ట్రా ప్రధాన కార్యదర్శి సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన రవి, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు భువన్, కవిత, బాబు, ప్రభాకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లిని సన్మానించిన ప్రముఖ నేతలు



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన తాటిపల్లి విశ్వకుమార్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆదివారం తాటిపల్లి శివకుమార్ ను ప్రముఖ నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా నర్సంపేట ప్రముఖ న్యాయస్థాన న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, నెక్కొండ మాజీ సర్పంచ్ ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు చల్ల చెన్నకేశవరెడ్డి, సర్వాయి పాపన్న జిల్లా నాయకులు కారింగుల సురేష్, పిఎసిఎస్ నెక్కొండ మాజీ చైర్మన్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చల్ల నవీన్ రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డిలో శివకుమార్ సన్మానించి తన కమ్యూనిటీ రంగంలో, రాజకీయ రంగంలో, వ్యాపారంగంలో, ఎంతో ఎత్తుకు ఎదగాలని, బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా ఆదుకొని చేయూతను అందించాలని వారు ఆకాంక్షించారు.

## శ్రమజీవుల శిర చుక్క శ్రీశ్రీ

**ప్రజాపక్షం/నెక్కొం:** ప్రపంచంలో భారత దేశంలో శ్రమజీవులు ఎక్కువగా ఉన్నారని వారి శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యాలను తన కలం ద్వారా ప్రజలను చైతన్యపరిచి విప్లవాలను మేల్కొల్పిన మహోన్నతమైన వ్యక్తి శ్రీరంగం శ్రీనివాసరావు శ్రీశ్రీగా ప్రసిద్ధుడయ్యాడు. జూన్ 14 శ్రీ శ్రీ వర్ధంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పలుమార్గాల ప్రజలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కలం ద్వారా ప్రజలకు అందించిన మార్గదర్శాలను గుర్తు చేసుకున్నారు. పదండి పోదాం పదండి పోదాం ముందుకు జగన్నాధర చక్రాలు అంటూ, సాహితీ ప్రస్థానంలో భీమా శిఖరంలా కవిత్వానికి రంగు రుచి వాసన చూపించిన మహనీయుడు నాయగారా జలపాతాలు విన్యాసాలు అక్షర సోయగాలుల్లో చూపించిన మహోన్నతమైన వ్యక్తి శ్రీ శ్రీ కాలాన్ని కలపడం ఒక ఎత్తు భావాన్ని పంచడం మరో ఎత్తు అక్షరాన్ని అద్భుతంగా మలచడం భాషను భావాన్ని ఉగ్రూతలూగించిన వ్యక్తి శ్రీశ్రీ అని పలు వర్గాల ప్రజలు ఆయనను కొనియాడారు.

## తూర్పు కోట సమస్యలు పరిష్కరించాలి

### ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్





**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** సమస్యలతో సతమతమవుతున్న తూర్పుకోట ప్రజల సమస్యలను పట్టించుకోని తక్షణమే పరిష్కరించాలని ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం తూర్పు కోటలో నలివెల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ వరంగల్ నగరంలో ఎంతో ప్రాచుర్యం పొందిన తూర్పుకోటలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, ప్రధానంగా హనుమాన్ టెంపుల్ నుంచి స్తంభం పల్లికి పోయే దర్వాజా వరకు, ఇష్కల నుండి యాదవ వాడ రోడ్డు పోచమ్మ గుడి నుండి పెరిక వాడకు పోయే రోడ్డు హనుమాన్ నుండి కోమట్ల బండ నుండి ముదిరాజు వాడకు పోయే రోడ్డు వెడల్పు చేయాలని, తూర్పు కోటలో దిన కూలి చేసుకున్న, వ్యవసాయ కూలీలు అధికంగా ఉన్న తూర్పు కోటలో ఏదైనా అనుకోని సంఘటన జరిగినచో ఫైర్ ఇంజన్ రాదు, ఎవరైనా అనారోగ్యానికి గురైతే అంబులెన్స్ రాదు, స్కూల్ బస్సు లోపటికి రాదు, స్కూల్ పిల్లలను స్కూల్ బస్సు ఎక్కించడం గంటల తరబడి వేచి ఉండే బస్సు ఎక్కిచడం జరుగుతుందన్నారు. చెత్త తీసుకుపోయే బండ్లు విధిగా రావడం లేదని మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని కావున స్థానిక కార్పొరేటర్ మరియు అధికారులు బాధ్యత వహించి పరిష్కరించాలని ఎంసిపిఐ(యు) నగర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. లేకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, స్థానిక నాయకులు రాయినేని అయిలయ్య, ఇట్టినేని సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దాత, ప్రముఖ పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు మృతి తీరనిలోటు

### నివాళులర్పించిన బిఆర్ఎస్ పట్టణ పార్టీ శ్రేణులు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** దాత, ప్రముఖ పారిశ్రామికవేత్త దొడ్డమోహన్ రావు శనివారం రాత్రి హైదరాబాద్‌లోని గుండెపోటుతో మృతిచెందడం నర్సంపేట నియోజకవర్గానికి తీరని లోటు బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని వారి స్వగృహం లో పార్థివ దేహానికి పూలమాలవేసి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపంవద్ద దొడ్డ మోహన్ రావు చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధికి వారూ చేసిన సేవలను మరిచిపోలేనివన్నారు. నియోజకవర్గ ప్రజలకు, నిరుపేదలకు ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా హాస్పిటల్ నిర్మాణానికి కావాల్సిన 20 ఎకరాల భూమిని దాతగా అందించారు. మాదన్నపేట కట్టపైన పురాతన శివాలయాన్ని పునర్ నిర్మించి పట్టణ ప్రజల ఆధ్యాత్మిక సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. కరోనా కష్టకాలంలో మృతి చెందిన కుటుంబ సభ్యుల పిల్లలకు ఆర్థిక సహాయం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమంలో మొదటి దాతగా ఉండి చెరువులను ఆధునికరించారు, వారు జన్మించిన సొంత గ్రామంలో ఆలయాన్ని నిర్మించి గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ బండి రమేష్, మండల శ్రీనివాస్, ఎండి పాషా, పెండెం వెంకటేశ్వర్లు, గందె చంద్రమౌళి, పుల్లూరు స్వామి గౌడ్, పెండ్యాల యాదగిరి, మంద ప్రసాద్, అప్పల సుదర్శన్, చుక్క అనిల్, బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, ఐలోని శ్రీను, గిరగాని సాంబయ్య గౌడ్, మునిగాల కళాధర్ రావు, బగ్గి రాజు, తాబేటి శంకర్ గౌడ్, నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కేంద్ర ప్రభుత్వం అవలంభించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్‌ల రద్దును కోరుతూ జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో సిఐటియు మండల విస్తృత సమావేశం నల్లతీగల శ్రీనివాస్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా రాజు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపి ప్రభుత్వం కార్పోరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4 లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారన్నారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బతీయడానికి రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ మండల నాయకులు కాట సుధాకర్, రాజు, రామచంద్రు, సోమశేఖర్, కుమార్, చిరంజీవి, మల్లయ్య, సోమశేఖర్, మల్లయ్య, సుధాకర్, రాజు, నరసింగం, కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని మాజీ జెడ్పీటీసీ ఇల్లందల బేబీ శ్రీనివాస్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టగా మాజీ జెడ్పీటీసీ ఇల్లందల బేబీ శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదింటి కల నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతుండడంతో ఓర్వలేని ప్రతిపక్షాలు వారి ఉనికి చాటుకోవడం కోసం మాత్రమే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పదంలోకి నడిపిస్తూ రాష్ట్రంలోనే ముందంజలో నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇల్లందుల అశోక్, రాజు, శేఖర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మనందరికీ దొడ్డ మోహన్ రావు ఆదర్శం

**ప్రజాపక్షం/నెక్కొండ:**ప్రముఖ వ్యాపారవేత్త వరంగల్ జిల్లా లింగగిరి గ్రామానికి చెందిన దొడ్డ మోహన్ రావు నెక్కొండ మండలానికి చాలా సన్నిహితుడని అతని ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి ఆర్థిక సహాయాన్ని అందించారని, ఆర్ ఇ సి లో అడ్మిషన్ తీసుకున్న మోహన్ రావు ఎన్నుకున్న సబ్జెక్టులో తమ పరిశోధన పూర్తి చేసి రెండు సంవత్సరాల్లో గా పరిశోధన గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించాలి. అయితే ఎవరు ఈ రెండు సంవత్సరాల్లో అలాంటి సాహసం చేయలేరు కానీ మోహన్ రావు పట్టుదలతో సంవత్సరం నర లోనే తాను ఎంచుకున్న కోర్సు పూర్తి చేసి పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి అందించారు. అంతటి ప్రతిభావంతుడైన మోహన్ రావును డాక్టర్ రెడ్డి ల్యాబ్ వారు పరిశోధన కోసం అమెరికాకు పంపించారు. కొన్నాళ్లు ఆ సంస్థలో ఉద్యోగులకు అధ్యక్షులుగా పనిచేస్తూ సొంతంగా సైమ్డ్ ల్యాబ్ స్థాపించి ఎందరికో ఉపాధి కల్పించారని, ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, నర్సంపేట పట్టణంలో మెడికల్ కాలేజ్, ప్రభుత్వ ఆసుపత్రికి, స్థలాన్ని అందించినారని ఇలా చెప్పుకుంటూ పోతే చాలా కార్యక్రమాలు చేశారని వరంగల్ జిల్లా ఫ్యామిలీ కోర్టు న్యాయవాది ఎస్కే అబ్దుల్ నబి అన్నారు. నేటి రాజకీయ నేతలకు వ్యాపారస్తులకు దొడ్డ మోహన్ రావు ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు.